# కన్నీటి బొట్టు

ఏమండి, మిమ్మల్నే. పెట్టెలోఉన్న ఓవల్టీను రోజు పొద్దున్నే త్రాగండి పాలు పోసే అమ్మాయి రాగానే పోయించుకొని ప్రక్కనున్న పిన్నిగారికి ఇవ్వండి కాచి పెడ్తారు. వేళకు సరిగా భోజనము చేయండి అంటు శారద చెబుతున్న మాటలన్ని పేపరు చదువుతు వింటున్నాడు రావు.

"ఇక అయిందా శ్రీమతిగారి ఆర్డర్లు, అన్నాడు రావు నవ్వుతు. మీకు మరీ నవ్వులా, నావి మీకు అర్డర్లుగానే యుంటాయి. మీకు ఒంట్లో బాగుండకపోతే నేనే అవస్థపడాలి మీకు ఒక్కటి చేతకాదు నేవెళ్ళకుండా ఉందామంటే కుదరదాయె. అంటు అన్ని సర్ద సాగింది శారద

"శారద నీవు లేకపోతే నాకు ఏమీ తోచదు. పైగా నాకు ఏమీ చేతగాదు. తొందరగా రావాలి సుమా అన్నట్టు టైము 8 గం॥ అయింది. బయలుదేరు, మళ్లా మీ తండ్రిగారు అదేసరదు మా మామగారు పూరుకోరు. అంటు తొందరపెట్ట సాగాడు చదువుతున్న పేపరు కుర్చీలో పడేసి.

సామానులన్ని చూసుకొని, తలుపు తాళమువేసి ప్రక్కనున్న పిన్నిగారికి వెళ్ళొస్తానని చెప్పి రావు తెచ్చిన రిక్షాలో కూర్చుంది ఇదరు స్టేషను చేరారు. బండి రావడానికి ఇంకా అరగంట టైముందని అక్కడ వ్రాసివున్న టైం టేబులు వ్రాసివున్న బోర్డు తెలిపింది.

గబ గబ బుకింగ్ ఆఫీసుకెళ్లి టిక్కెట్టు పట్టుకొచ్చి చిల్లర శారద చేతిలో ఉంచి గట్టిగా గిల్లాడు రావు శారద చేతిని.

నవ్వుతు శారద చేతిని వెనక్కు తీసికొంటూ, మీరు మరీ చిన్నవాళ్ల అవుతున్నారు అంది.

"కాదుమరి. మా అమ్మ నన్ను నీకు అప్పచెపుతు ఏం చెప్పింది. మా వాడు చిన్నవాడు. వాడిని జాగ్రత్తగా చూసుకోమని చెప్పలేదూ" అన్నాడు రావు చిలిపిగా.

ఇంతలోకే గంట కొట్టటము రైలు స్టేషనులోకి రావడము వెంటనే జరిగాయి. శారదను ఒక కంపార్టు మెంటులో కూర్చోబెట్టి కిటికీ దగ్గర నిలబడి శారద కళ్లలోకి అదేవిధంగా చూడ సాగాడు రావు. శారద నవ్వుతు, ఏమండి అలా చూస్తారేమిటండి అంది. రావు భుజము మీద చేయివేసి కదుపుతూ.

అది కాదు శారదా, నాకుఏదో మాదిరిగా ఉంది నీ కళ్లలోకి చూస్తూ ఉంటే ఏదో తెలియని ఆనందం అనుభవిస్తున్నాను. వెళ్ళగానే ఉత్తరం వ్రాయి. మా మయ్యను అత్తయ్యను అందరిని అడిగినానని చెప్పు. ఒకసారి రమ్మని చెప్పు అన్నాడు రావు.

రచన:

## శారద

ఏమండీ మీరు నేను చెప్పినటుల చేయండి పొద్దున్నే సుబ్బులు వస్తుంది. ఇల్లు అది బాగుచేయించి శుభ్రంగా ఉండేటట్లు చూడండి. ఒక్క వారం రోజులలో వస్తాను నేనుమటుకు మిమ్ములను విడచి ఎలా ఉండగలను అంది కళ్లు వత్తుకుంటూ శారద। చెమ్మగిల్లిన కంటిని తుడుచుకుంటూ వుంటూ శారదా, వెళ్లగానే ఉత్తరం రాయి అంటూ చేతులూపాడు. కదులుతున్న రైలులోనుండి చేతులు ఊపింది శారద.

శారదను సాగనంపి రావు ఇల్లుచేరాడు. ఇల్లంతా ఏమిటోగా ఉంది. శారద వుండే ఇల్లంతా నవ్వులతో కేకలతో నిండి పోయి ఉండేది. ఎదురుగా ఉన్న మంచం మీద పడుకోగానే నిద్రపట్టింది రావుకి.

అసలు రావుపేరు మాధవరావు L.I.C. లో ఉద్యోగం చేస్తున్నాడు. పెద్దల యిష్ట ప్రకారమే వారు నిర్ణయించిన పిల్లనే పెండ్లి చేసుకున్నాడు. శారద రావుల సంసారము చూడ ముచ్చటగా ఉంది. ఒకరిని విడిచి ఒకరు ఉండలేరు. అందుకని చాలా బాధ పడుతు శారదను పంపాడు రావు.

అమ్మగారు, అమ్మగారు అంటూ పాలు పోసే అమ్మాయి కేక విని పాలు పట్టి వాటిని బల్లమీద ఉంచి నిద్రపోయాడు రావు తలుపులు వేయకుండగనే. సుబ్బులు పని చూసుకుని ఇల్లు బాగుచేదామని రావు పడుకున్న గది దగ్గరకు వచ్చి చూసింది. పాలు త్రాగుతున్న పిల్లిని తరిమి వేసింది. అమ్మగారు వూరు వెళ్తానన్న విషయం గుర్తుకు తెచ్చుకుని "అయ్యగారు ఇపుడు గది వూడ్చమంటారా" అంది కాని రావు వినిపించుకునే స్థితిలో లేడు నిద్రాదేవత వడిలో తీయని కలలు కంటున్నాడు. సుబ్బులు ధైర్యంచేసి గదిలో అడుగుపెట్టి పాల గిన్నె తీసికెళ్ళి ప్రక్కనున్న వాళ్ళకిచ్చి అయ్యగారు కాచి ఇమ్మన్నారని చెప్పింది. కాని రావు నిద్ర లేవలేదు. టైము చూసింది. 9 గం॥ అయింది. అయ్యగారు అంటూ రావుని నిద్రలేపక లేపక తప్పలేదు సుబ్బులుకు. రావు నవ్వుతు శారదా టిఫెన్ చేశావు కదూ। వెంటనే పళ్లెంలో పెట్టు అని మంచంమీద నుంచే అన్నాడు. సుబ్బులు నవ్వుతు "అయ్యగారు, అమ్మగారు నిన్న వూరు వెళ్లినా కలవరిస్తున్నారు అంది. సరేగాని సుబ్బులు నువ్వు వచ్చి ఎంత సేపయింది. ఈ గది బాగుచేసి వెళ్లు. అదెరే ఇక్కడ ఉంచిన పాలు పిల్లిత్రాగినట్టుంది. పోతే పోయి నైతే అంటూ ముఖం కడుక్కోడానికి వెళ్లాడు రావు. ఈ లోపల సుబ్బులు ఇల్లు బాగుచేసి, ప్రక్కనున్న వారింట్లో ఇచ్చిన పాల గిన్నెతో హాజరైంది అక్కడికి.

"సుబ్బులు పాలగిన్నెను నీవు పట్టుకొచ్చావా అక్కడపెట్టు అంటూ పెట్టెలో వున్న డబ్బా తెచ్చి పాలగిన్నెలోకి అందులో ఉన్నది కాస్తా వేశాడు. అవి కాస్తా ఎర్రగా మారాయి. సుబ్బులు నవ్వుతు అయ్యగారూ మీరు వేసింది కారం. అమ్మగారు అయిపోయిన ఓవల్టీను డబ్బాలలో

అవి యివి పోసి ఉంచుకుంటారు అంది. అప్పటికిగాని ఆ విషయం తెలియటంలేదు రావుకి తాను వేసింది అందులో "కారం" అని. వాటిని వెంటనే పారబోసి టైము 9-30 గం॥ కావడము వల్ల ఆఫీసుకు హడా విడిగా వెళ్ళాడు రావు.

మరునటిరోజు పొద్దున అక్కడక్కడ చినుకులు పడుతున్నాయి. రావు నిద్ర లేచేటప్పటికి టైము 7-30 గం. అయింది సుబ్బులు పని అంతా చేసుకుని గది వాగు చేయడానికి కోసము రావు గది ముందు కూర్చుని ఉంది. రావు లేచి కుంపటిలో బొగ్గులు వేసి, అగ్గిపెట్టె కోసము ఇల్లంతా వెదికి చాలాకష్టపడి కుంపటి వెలిగించాడు. రావు ముఖం చూసేటప్పటికి సుబ్బులుకు నవ్వు ఆగింది కాదు అయ్యగారూ! ముఖం చూసుకోండి అద్దంలో అంది. సుబ్బులు. రావు ముఖంనిండా మసి అయింది రావు ముఖం కడుగుకుని వచ్చేటప్పటికి సుబ్బులు పాలు కాచి ఉంచింది. సుబ్బులు పాల గిన్నె చూపించుతు అయ్యగారు ఆ క్రొత్త డబ్బాలో ఓవల్టీను ఉంది. అక్కడ ఉంది చూడండి హార్లిక్సు సీసా, అందులో పంచ దార ఉంది. అవి ఇలా ఇవ్వండి నిన్న మీరు ఓవల్టీను కలుపుకోకుండా వెళ్లారు నేను కలిపిస్తాను, మీకేమైనా అభ్యంతరం లేకపోతే అంది సుబ్బులు తనకు చేసు కోడానికి చేతకాక పోగా చేసి పెడ్తానంటే అభ్యంతర మెందుకని రావు అవి తెచ్చి యిచ్చాడు.

అయిదు నిముషాలలో సుబ్బులు ఓవ ల్టీను కలిపి, అయ్యగారూ త్రాగండి అంది. రావు నీకో అన్నాడు. సుబ్బులు వద్దం టున్నా మరో కప్పులో పోసి యిచ్చాడు రావు సుబ్బులుకు ఓవల్టీను త్రాగుతు చాలా బాగా చేశావు సుబ్బులు. అమ్మ గారు కూడా యిలాగే చేసేది అన్నాడు అయినా అయ్యగారూ ఆమెకు నాకూ చాలా తేడా ఉంది, అంది సుబ్బులు ముఖం క్రిందకు దించుతూ. చూడు సుబ్బులూ నిన్ను నీవు హీనంగా చూసుకోకు. నీకు మటుకు ఏం తక్కువ, రామన్న ఎదో తెస్తున్నాడు. నీవు మటుకు ఊరుకోపడ మెందుకని పని చేస్తున్నావు. మీరు చిన్న పనివాళ్లు, మేము పెద్దపనివాళ్లము ఎంత చెట్టుకు అంతగాలి ఉంటుంది సుబ్బులూ అన్నాడు రావు. ఆ మాటలకు సుబ్బులు ముఖంలో ఆనందం తాండవించింది సుబ్బులూ టైము 8-30 గం॥ అయింది. యిక గది వాగుచేయి. మళ్ళీ నాకు ఆఫీసు టైము అవుతుంది అన్నాడు రావు మంచం మీద కాళ్లు పైకి పెడుతూ. మరచిపోయా నండి అంటూ చీపురు తీసుకొని వాగుచేయ సాగింది ఎందుకో సుబ్బులు మనస్సు ఆనందంతో ఉరకలు వేస్తోంది. ఒక్కొక్క అడుగు చాలా నెమ్మదిగా వేస్తోంది. అప్ప డప్పుడు రావు వైపు చూసి తనలో తాను మురిసిపోసాగింది. రావు మంచంమీద కూర్చుని ఆ వేళ వచ్చిన పేపరు చదువు కుంటున్నాడు సుబ్బులు గది వాగుచేసి "అయ్యగారు" అంది ఎంతో తీపిగా. ఆ గొంతు రావుకు చాలా క్రొత్తగా ఉంది. సుబ్బుల్లో ఉన్న మార్పును చూసి రావు చకితుడయ్యాడు. సుబ్బులు పేద యింటి పిల్లయినా చాల అందంగా ఉంటుంది ఆ రోజు కట్టుకున్న చీర చందమామకు వెన్నెలతో పైనట్టుంది. అదే విధంగా రావు వైపు చూడసాగింది సుబ్బులు. రావులోకూడ ఏదో మార్పు రాసాగింది. అలా చూస్తున్న సుబ్బులు తనకు తెలియ కుండగానే రావు మంచం దగ్గిరికి చేరింది. రావు కాస్త వెనక్కు జరిగాడు సుబ్బులు మెల్లగ మంచంమీద కూర్చుంది రావు సుబ్బులు కళ్లలోకి చూసాడు. సుబ్బులు కళ్లు దేనికోసమో వెదుకుతున్నట్లునా యి. తెలియని ఆనందంతో రావు చేతులు తీసి కొని తన వక్షస్థలం దగ్గిరగా ఉంచుకుంది రావుకు మతిపోయినట్టయింది ఏమిటిది! అన్నా వినిపించుకోలేని స్థితిలో ఉంది సుబ్బులు. రావుకో ఏదో నూతన శక్తి ప్రవేశించింది తనకు తెలియకుండగనే సుబ్బులు చేతులను తన చేతులలోనికి తీసికొన్నాడు. సుబ్బులు రావుకు దగ్గరగా చేరింది. ఏమండి అంటూ తీయని చూపు లతో చూసింది. ఇద్దరు ఏమిటో తెలియని ఆనందంలో మునిగిపోయారు. సుబ్బులు వింత ఆనందాన్ని పొందింది ఇంతలోకి టేబుల్ మీదనున్న అలారం శబ్దంతో ఇద్దరు ఈ ప్రపంచలోకి వచ్చారు

టైము 9-30 గం॥ అయింది. సుబ్బులు గబ గబ లేచి వెళ్ళొస్తాను అయ్యగారు అంటు వెళ్ళి పోయింది. రావు ఆఫీసుకు వెళ్లాడు

సాయంకాలము రావు ఇంటికి వచ్చేట ప్పటికి శారద నవ్వుతు ఎదురైంది రావుకు. ఏమిటోగా ఉంది. శారదా వెళ్ళిన మూడవ నాడే వచ్చావు? వారం రోజులుంటా నన్నావు అన్నాడు చొక్కా విప్పుతు. అది కాదండి అక్కడికి వెళ్ళినా నాకు ఏమిటోగా వుందండి. తమ్ముళ్లు స్కూలుకు వెళ్ళేవారు అన్నయ్యలు ఆఫీసుకి వెళ్ళే వారు. నాన్న ఏమో పేకాట ఆడుకుంటూ కూర్చుండేవారు. అక్కయ్య దాని పిల్ల లతో సత మత మయ్యేది. పట్టుకెళ్ళిన పుస్తకాలు చదివేశాను. అమ్మ ఏమో నిద్రపోయేది. అంది శారద రావు అందించిన చొక్కా అందుకుంటూ.

నాకు అలాగే ఉంది శారద, నా అవస్థ ఆ రెండు రోజుల్లో దేముడికే తెలియాలి. నీవు వచ్చావు అంతేచాలు అన్నాడు రావు. శారద ఇచ్చిన టిఫిన్ తిని చక్కగా కబుర్లు చెప్పుకుంటూ ఆ రాత్రి గడిపాడు. కాల చక్రం ఆరు నెలలు ముందుకు నడచింది సుబ్బులు రోజూ వచ్చి పోతూనే ఉంది తనపని తను చేసుకుని పోతుంది అంతకు ముందు మాదిరిగా శారదకు కబుర్లు అవి చెప్పడం మానివేసింది. వాళ్లిద్దరూ చాల చనువుగా వుండేవారు ఒక రోజు రామన్న ఏడుస్తూ వచ్చాడు. అది చూడగనే రావు, శారదకు కి ఏమీ తోచలేదు. "అయ్యగారూ! నా సుబ్బి నన్ను నట్టేట ముంచి వెళ్ళి పోయింది. దాన్ని ఆసరాగా చూసుకుని నా జీవితం వెళ్లబోస్తున్నా. దాని అంత మంచిది ఈలోకంలో ఎవరు వుందరండి" అంటు ఏడ్వసాగాడు. రామన్నా మనం మటుకు ఏం చేస్తాం చెప్పు. అందరం పోయే వాళ్లమే. అదృష్ట వంతు రాలు ముత్తయిదువ తనంలో పోయింది అన్నాడు రావు. అది కాదండి బాబూ పోతూ పోతూ

(తరువాయి 19 వ పేజీలో

# ★ కన్నీటి బొట్టు ★

(14 వ పేజీ తరువాయి)

పాపాయిని కూడా అంతమొందించేసింది దాటూ. లోపల నున్న బాబును చంపి తను చచ్చిపోనాది బాబూ పోతూ పోతూ నన్ను క్షమించండి అంటూ పోయింది బాబు దాన్ని నా కంటి రెప్పలకు మల్లే కాపాడినాను బాబు. నన్ను రక్షించండి బాబు అంటు వెక్కి వెక్కి ఏడ్వసాగాడు రామన్నా రామన్నా! ఎడుస్తే ఎం లాభం, నువ్వు జాగ్రత్తగా ఉండాలి. దాని ఋణం అది తీర్చుకు పోయింది మనమే దానికి ఋణం ఉన్నాము, నేను ఈ వూరు వచ్చి 8 నెలలు అయింది కద. ఎప్పుడు నవ్వుతు ఉండేది. పనులన్ని చక్కగా చక చకా చేసేది అంది శారద.

ఎం చేస్తా నమ్మా నా కర్మ ఇలా కాలింది దేవుడు నన్ను దానితో బాటు తీసికెళ్ళినా బాగుండేది ఇపుడు చద్దామన్నా చావు రాదు పాపిష్టి వాణ్ణి. మొదట్లో దాన్ని నానా బాధలు పెటాను. అసలు అది చాల పెద్దింటోళ్ల అమ్మాయండి దాన్ని ఈ స్థితికి తీసుకు వచ్చింది నేనే అన్నాడు రామన్న కంటతడి బెడుతు. రామన్నా! నీవువెళ్ళి అ పిల్లల్ని చూసుకో. జాగ్రత్త. వాళ్లను కూడ నీవు అన్యాయం చేయవద్దు అన్నాడు రావు.

రామన్న అటు వెళ్లటం, ఇటు పోస్టుమేన్ కవరుతెచ్చి ఇవ్వడం వెంటనే జరిగాయి, అది ఎవరికి వ్రాసినదో అనుకుని గబ గబా చించాడు రావు. శారద పని చేసుకోడానికని లోపలికెళ్ళింది.

పూజ్యులైన రావుగార్కి :-

క్షేమం. మిమ్మల్ని నేను రోజు చూస్తూనే వున్నా, నేను మిమ్మల్ని, మీరు ఈ ఇంట్లో చేరిన వెంటనే గుర్తు పట్టాను. మీరు నన్ను గుర్తుపట్టలేకపోయారు. మీరు L. I. C.లో మంచి ఉద్యోగంలో ఉన్నందున నాకు చాల సంతోషం వేసింది కాని మీరు నన్ను గుర్తుపటలేదు. మా నాన్నగారు మేము రాజమండ్రిలో కొత్తపేటలో ఒక తెల్లని మేడలో ఉండేవాళ్లము. అపుడు మీరు ఆ ప్రక్కన ఉండేవారు. అసలు మీపేరు మాధవరావు కదు. అపుడపుడు మన మిద్దరము ఆడుకునే వాళ్లము గుర్తువుందా? ఒక రోజు ఆటలో నేను గెలిచానని ఉడుకుబోతు తనంతో నన్ను నువ్వు రాయితో కొట్టావు నా వీపుమీద రూపాయంత మచ్చ పడింది. దాన్ని చూసుకుంటుంటే చిన్నపుడు మనం ఎంతగా ఆడుకునేవాళ్లమో. నీకు గుర్తు కొచ్చింది కదూ. ఆ పైసంవత్సరము గోదావరి వరదలు వచ్చాయి. అమ్మ, నాన్న అందరు అందులో చచ్చిపోయారు. నేను మీ కోసము వెతికాను. కొంత మంది మీరు కూడ చంపోయారని చెప్పారు. ఏం చేసేను? విధి బలీయమైనది, ఆ పైన నన్ను వరద బాధితుల సేవకులు ఒక ఆశ్రమంలో ఉంచారు నా చదువు మూడవ ఫారం వరకు వచ్చింది. ఆ ఏడే రజస్వలయ్యాను. నన్ను చూచి చాలమంది కొంటె చూపులు చూసే వారు. కొంత మంది ఈలలు వేసే వారు. అందులో అక్కడున్న వాళ్లకన్న అందంగా ఉండేదాన్ని. ఒక రోజు హాస్టలు వార్డెను నన్ను తనగదిలోకి రమ్మన్నాడు. తండ్రి లాంటి వాడుగదా అని గదిలో అడుగు పెట్టాను. అక్కడ నాపేరు సుబ్బులు అని పెట్టారు. అంతే నావి పాము చెవులట, నా జడ త్రాచుపామువలె ఉంటుందని ఆ పేరు పెట్టారు. అసలు నా పేరు సుభద్ర కదు ఇప్పటికైనా గుర్తుకు వచ్చివుంటాను. కాని ఆయన బలవంతము చేయబోతే నేను అరచి తప్పించుకో బోయాను. ఆ నా కేకలు విని వాడిని తన్ని నన్ను వాడి నుంచి కాపాడి వాళ్ళింటికి తీసికెళ్లాడు. వాళ్ళింట్లో నాలుగు నెలలున్నాను. ఇంతలోకి నలుగురు నానా విధాలుగ అనుకున్నారు. కొంత మంది మా ముందే అన్నారు. ఒక రోజు ధైర్యం చేసి నేనే అతనిని పెళ్ళాడమని కోరాను. అతను మొదట్లో వద్దని ఆ తర్వాత వప్పుకున్నాడు. అతనే రామన్న. నన్ను ఎంతో గారాబంగా ప్రేమగా చూశారు, దానివల్ల ఇద్దరి పిల్లల తల్లినయ్యాను. మీరున్న యింట్లో పని మనిషిగా ఒప్పుకున్నాను. వాళ్లకు ట్రాన్స్ఫర్ అయి ఇంకొకవూరు వెళ్లారు. నేను పని పోయిందనుకుంటున్నపుడు ఇంటావిడ పిలచి "సుబ్బులు క్రొత్తగా మనింట్లోకి ఒకరు వచ్చారు. వాళ్లకు పని మనిషి కావాలిట ఎందుకు చేయగూడదని అడిగారు. నేను వప్పుకున్నాను. అంతా ఆవిడే మాటాడేశారు, అమ్మగారు వచ్చిన నెలకు మిమ్మల్ని చూసి గుర్తు పట్టాను పని మానుకుందామనుకున్నాను అపుడు చిట్టికి వంట్లో బాగుండలేదు అందువల్ల డబ్బు కోసము పని చేయవలసి వచ్చింది. నిన్ను చూసినప్పటి నుండి ఏదో తెలియని అనురాగము ఎక్కువ కాజొచ్చింది. చిన్నపుడు మన మాడుకున్న ఆటలు గుర్తుకు రాసాగాయి. నీకు చెపుదామని చాలాసార్లు ప్రయత్నించాను. కాని పరిస్థితులు చెప్పనియ్యలేదు. అమ్మగారు వూరు వెళ్లటం, ఇంటి పిన్నిగారు వాళ్ల బంధువుల ఇంట్లో భారసాలకు వెళ్లటం, కలసి వచ్చాయి. మొదట్లో నాకా ఉద్దేశంలేదు. మిమ్మల్ని చూడగానే నాలో ఏదో తెలియని కోర్కె మెరిసింది. దానికి ఫలితంగా మనము కలిసాము. తర్వాత మిమ్మల్ని కలుసుకునేందుకు పరిస్థితులు కూడిరాలేదు. అమ్మగార్కి అన్యాయం చేస్తున్నానేమోనని అపుడపు భయండు వేయసాగింది. నేను రామన్నకు చేసిన అన్యాయం మరీ నన్ను పీడించసాగింది. పాపం రామన్న చాల అమాయకుడు. నేను ఎమిటో ఆలోచిస్తూ వుంటే ఎమిటేమిటో అడిగేవాడు. నేను ఏదో ఒకటి చెప్పి తప్పించుకునేదాన్ని. కాని దాని ఫలితంగా నాలో వచ్చిన మార్పును గుర్తించసాగాను. కొన్నిరోజుల క్రిందటనేను తల్లిని కాబోతున్నానని తెలుసుకున్నాను, నా మనస్సును ఏదో విధంగా మోసపుచ్చసాగాను. కాని నాకు అదీ ఎదురైంది. నా అంతరాత్మ ఘోషించసాగింది. నేను ఈ లోకం విడిచిపోతు

(తరువాయి 29 వ పేజీలో)

## అంతరిక్ష యాత్రికుడు

(16 వ పేజీ తరువాయి)

చివరికి ఎలా అయితేనేమి, గగారిన్ అంతరిక్షంలో యాత్ర చేసే రోజు వచ్చింది మామూలు శరీర శిక్షణ క్రమం, ఉదయ భోజనమూ అయిన తరువాత వైద్యపరీక్ష, విషయ సేకరణ సాధనాల పరీక్ష జరిగాయి.

"అంతా యథా ప్రకారంగానే ఉంది. అంతా మామూలుగా ఉన్నట్లు వైద్యనివేదిక తయారయింది, ఇంక అంతరిక్ష యానపు వస్త్రాలు ధరించవలసినవేళ వచ్చింది. లేత నీలంరంగు వైమానిక దుస్తులు ధరించాను. అవి వెచ్చగా బాగా తేలిగ్గా, మెత్తగా ఉన్నాయి తరవాత నా మిత్రులు, శరీర సంరక్షణకోసం చక్కని నారింజ రంగు అంతరిక్ష ప్రయాణపు దుస్తుల తొడిగారు. అంతరిక్ష నౌక భూమిచుట్టూ తిరిగే సమయంలో, గాలి చొరబడకుండా బిగించిన నా గదిలో, ఏ పొరపాటువల్లనైనా సందు ఏర్పడినట్లయితే, ఆ పరిస్థితిలో నా శరీర రక్షణకోసం ఈ నారింజ రంగు దుస్తులు ఏర్పాటయినాయి. దుస్తులలో ఉంచిన సకల పరికరాలూ, సాధనాలూ పరిశీలించాను. ఇదంతా చాలసేపు పట్టింది తలకి ఒక తెల్ల శిరస్త్రాణం, దానిపైన గాలి అయినా చొరబడ వీలులేని మరొక శిరస్త్రాణం ధరించాను. పైశిరస్త్రాణంపైన సోవియట్ సామ్యవాద రిపబ్లిక్కుల సమాఖ్య అనేపేరు సూచించే పొడి అక్షరాలు రష్యన్ లో సి.సి.సి.పి. (సి. అనే అక్షరం యస్ లాగా పి అనే అక్షరం ఆర్ లాగా పలకాలి) అని పెద్ద అక్షరాలు వ్రాసి ఉన్నాయి"

గగారిన్‌నీ, అంతరిక్ష ప్రయాణం ఏర్పాటుతో పని ఉన్నవారినీ ఒక ప్రత్యేక బస్‌లో బైకోనర్ కాస్మోడ్రోమ్‌కి తీసుకు వెళ్లారు.

"నేను నా గదిలోకి ప్రవేశించాను, లోపల పచ్చని పొలాల సువాసన వచ్చింది. లోపల నా కుర్చీలో కూర్చున్నాను. సద్దు లేకుండా తలుపు. తలుపులోపలి స్ప్రింగ్ కొక్కెమూ మూసుకొని పోయాయి. ఇంక నేనూ చుట్టూ పరికర యంత్రాలూ మిగిలాం. ఈ పరికరాలన్నీ స్పష్టంగా కనపడుతున్నాయి. కాని లోపలున్నది. ఎండ వెలుగూ కాదు, పగటి వెలుగూ కాదు, కృత్రిమ కాంతులు ప్రసరిస్తున్నాయి. నౌకకు బయట భూమిమీద జరుగుతున్నదంతా నాకు స్పష్టంగా వినపడుతూనే ఉంది. ఇంతలో ఎలెక్టర్‌ని తీసివేశారు. అంతే నిశ్శబ్దం వేసుకుంది."

చివరికి, ఈపథకం సాంకేతిక ప్రధాన అధికారి ఉత్తరు విచ్చారు "పైకివిడవండి" అని,

ఆ రోజు 1961 ఏప్రిల్ 12 - చిట్ట చివరికి మానవుడు పై అంతరిక్షాన్ని జయించాడు.

:o:

## కన్నీటి బొట్లు

(19 వ పేజీ తరవాయి)

న్నాను. కాని నాతోపాటు పాపాయిని కూడ తీసుకుపోతున్నాను.

ఈ జన్మలో కాకపోయినా, వచ్చే జన్మలోనైనా నీవాన్ని కాగోరుతున్నా.

ఇట్లు,
సుభద్ర

రావుచేతిలోనున్న ఉత్తరంపై రెండు కన్నీటిబొట్లు టప టప రాలాయి. రావు కన్నీరు చూచి శారదకూడ రెండు కన్నీటి బొట్లు విడిచింది. చివరకు సుబ్బులు జీవితం సముద్రంలో నీటిబొట్టుఅయింది వాళ్లకు నాటికి నేటికి ఆవిషయము గుర్తుకు వచ్చినపుడు చివరకు మిగిలేది కన్నీటి బొట్టు.

## జాతీయ గీతాలు

(18 వ పేజీ తరువాయి)

భరతమాతృ కిరీట
మాణిక్య దీపమ్మ
భారతీ పీఠమ్మ
పరమ పూజ్యమురా
కన్యా కుమారి పీ
ఠణపు దారుల సిరుల
బరపించిచూచు - నా
భారతీ పీఠమ్మ.

అని అన్నారు" అపుడు కండలో కండైన కాశ్మీర్ మనదికాదని ఎవరన గలరు.

జాతీయ గీతాలంటే మన సంస్కృతి. మన పర్వదినాలు వర్ణించే గీతాలుకూడా.

మన రైతులకు ఏరువాక ముఖ్యమైన పండుగ. అసలైన ఆంధ్ర గ్రామీణుల పర్వదినం -

మాకోసమీ ఏరు
వాక వచ్చిందీ,
ఏడాది కేడాది
ఏరువాకమ్మ.
పున్నమను జ్యేష్ఠలో
పొంగింది ఏరు.
కుప్ప తెప్పల పూలు
కొప్పులో ముడిచి.
బుస బుసల పొంగింది
బసవన్న ఒడలు.,
బవన్న కొమ్ములను
పసుపు పూసేము
బసవన్న కొమ్ములే
పసుపు కొమ్ములు.
పంకించు కొయ్యలను
కుంకుమపుబొట్టు
తలపాగ దించేము
చిట్టైన బసవన్న
అట్టుపంచన్న
టెంకాయ కొట్టేము
శంకరుని నంది
అంకెకును రావన్న
అంకెల్లు మాని